



● ఇచ్చోడ సమీపంలో జాతీయ రహదారిపై కొనసాగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు



● బరంపూర్ చెక్‌పోస్టు సమీపంలో అధ్వానంగా మారి కనిపిస్తున్న రహదారి

నిర్లక్ష్యపు.. రహదారి!

- జిల్లాలో 44వ జాతీయ రహదారి నిర్మాణంలో నిండు నిర్లక్ష్యం
- నాణ్యతా లోపంతో అడుగడుగునా గుంతలు.. అతుకులబొంతగా రహదారి
- ఇచ్చోడ నుంచి పెన్‌గంగా మహారాష్ట్ర సరిహద్దు వరకు 70కి.మీ. మేర రోడ్డు
- నిత్యం వేలాది సంఖ్యలో భారీ వాహనాల రాకపోకలు
- తొలకరి వర్షాలకే ధ్వంసమైపోయిన రహదారి నిర్మాణ పనులు
- తరచూ ప్రమాదాలతో జంకుతున్న ప్రయాణికులు, వాహనదారులు
- పట్టించుకోని నేషనల్ హైవే అథారిటీ, రోడ్డు నిర్మాణ సంస్థ అధికారులు

ఆదిలాబాద్, జూన్ 19(ఆంధ్రజ్యోతి): జిల్లాలో 44వ జాతీయ రహదారి అధ్వానంగా మారి కనిపిస్తుంది. రోడ్డు నిర్మాణ సంస్థ సోమా కంపెనీ నిర్లక్ష్యం కారణంగా ఎన్నో ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. యేటా వర్షాకాలం సీజన్ మొదలు కావడంతో రహదారి ధ్వంసమైపోయి గుంతలమయంగా మారింది. జిల్లాలో ఇచ్చోడ మండలకేంద్రం నుంచి పెన్‌గంగా మహారాష్ట్ర సరిహద్దు వరకు సుమారు 70 కి.మీ.ల మేర 44వ జాతీయ రహదారి నిర్మాణ పనులను సోమా కన్‌స్ట్రక్షన్ కంపెనీ దక్కించుకుంది. కానీ రహదారి నిర్వహణ బాధ్యతను గాలికి వదిలేయడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దాదాపుగా 20 ఏళ్ల పాటు రోడ్డు నిర్వహణను చేపట్టాల్సిన బాధ్యత సంబంధిత కంపెనీ పైనే ఉంటుంది. అయితే నిత్యం ఈ రహదారి మీదుగా ఉత్తర భారత దేశం నుంచి దక్షిణ భారతదేశానికి వేల సంఖ్యలో భారీ వాహనాల రాకపోకలు సాగుతాయి. రహదారి నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టక పోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అందమైన నాలుగు వరుసల రహదారిపై అడుగుకో గుంత అన్నట్లుగా మారింది. ముఖ్యంగా బరంపూర్ చెక్‌పోస్టు నుంచి గుడిహత్నూర్ మండల కేంద్రం వరకు అతుకుల బొంతగా మారింది. తరచూ మరమ్మతులు చేపడుతున్నా.. నాణ్యత లేకపోవడంతో రహదారి నిర్మాణ పనులు మూన్నాళ్ల ముచ్చటగానే మారాయి. వర్షాకాలం మొదలు కావడంతో రహదారి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందంటున్నారు.



సబ్ కాంట్రాక్టర్లకు పనులు

రహదారి నిర్మాణ పనులను దక్కించుకున్న సోమా కాంట్రాక్ట్ కంపెనీ.. మరమ్మతు పనులను మాత్రం సబ్ కాంట్రాక్టర్లకు అప్పగిస్తూ చేతులు దులు... తో నాణ్యత లోపించి. ఏడాది...



● సీతాగొంది దాబాల సమీపంలో ధ్వంసమైన రహదారి ఇలా..

లో భారీ గుంతలు ఏర్పడుతున్నాయి. యేటా తొలకరి వర్షాలకే గుంతలు ఏర్పడడంతో రహదారి ప్రయాణం ప్రమాదకరంగా మారుతోంది. నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడంతో తరచూ మరమ్మతు పనులను చేపట్టాల్సి వస్తుంది. వర్షాకాలానికి ముందే మరమ్మతులను పూర్తి చేయాల్సి ఉండగా.. రోడ్డు నిర్మాణ సంస్థ అవేమీ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నామమాత్రంగానే మరమ్మతు పనులను చేపడుతూ చేతులు దులుపుకుంటున్నారు. నెలల తరబడి మరమ్మతులకు నోచుకోవడం లేదు. వసతులను కల్పిస్తున్నామంటూ టోల్‌ఫీజును వసూలు చేస్తున్నా.. ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదు. వర్షాకాలం ప్రారంభం కావడంతో మరమ్మతులు చేపట్టినా.. అంతగా ప్రయోజనం ఉండదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వర్షాకాలంలో రహదారి మరమ్మతు పనులను చేపట్టేందుకు అనువైన సమయం కాదంటున్నారు. యేటా సబ్ కాంట్రాక్టర్లకు పనులను అప్పగిస్తూ రోడ్డు నిర్మాణ సంస్థ చేతులెత్తేయడం ప్రయాణికుల పాలిట శాపంగా మారింది.

ప్రమాదకరంగా ప్రయాణం

రహదారిపై భారీ గుంతలు ఏర్పడడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అతివేగంగా వెళ్లే భారీ వాహనాలు గుంతలను తప్పించే క్రమంలో రెప్పపాటులోనే ప్రమాదాలు జరిగి పోతున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు జిల్లాకేంద్రానికి వచ్చిపోయేందుకు జంకుతున్నారు. రహదారిపై ఎక్కడ? ఎలాంటి ప్రమాదం? జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. అలాగే రహదారిపై ఏర్పడిన గుంతలతో తరచూ వాహనాలకు రిపేర్ చేయించాల్సి వస్తుందని పలువురు వాహనదారులు వాపోతున్నారు. ఇచ్చోడ మండల కేంద్రానికి సమీపంలో గత రెండు మాసాలుగా బ్రిడ్జి నిర్మాణం పనులు నత్తనడకన సాగడంతో వన్‌వేతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ట్రాఫిక్ జాం కావడంతో గంటల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే ఇక్కడ రెండు, మూడు భారీ వాహనాలు బోల్తా కొట్టిన దాఖలాలు కూడా ఉన్నాయి. వేసవిలోనే బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాల్సి ఉండగా.. రహదారి నిర్మాణ సంస్థ ఆ దిశగా చర్యలు చేపట్టినట్లు కనిపించడం లేదంటున్నారు. రహదారి ఇబ్బందులను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇచ్చోడ మండలం సమీపం నుంచి నిర్మల్ వరకు రహదారికి ఎలాంటి మరమ్మతులు లేకపోయినా.. ఇచ్చోడ నుంచి ఆదిలాబాద్ మీదుగా మహారాష్ట్ర సరిహద్దు వరకు అడుగడుగునా గుంతలే కనిపిస్తున్నాయి. అతుకుల బొంతగా మారిన రహదారితో వేగంగా వెళ్తున్న వాహనాలు ప్రమాదాల బారీన పడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ఆస్తి నష్టంతో పాటు ప్రాణనష్టం కూడా జరుగుతున్నా.. పట్టించుకునే వారే కరువవుతున్నారు. రోడ్డు నిర్మాణ సంస్థ నిర్లక్ష్యం కారణంగా యేటా ఎన్నో ప్రాణాలు పోతున్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.



పది రోజుల్లో రహదారి పనులు పూర్తి చేయిస్తాం

: శ్రీనివాస్‌రావు, నేషనల్ హైవే పీడీ

ఆదిలాబాద్ జిల్లాకేంద్రం సమీపంలోని బరంపూర్ చెక్‌పోస్టు నుంచి ఇచ్చోడ వరకు రహదారిపై ఏర్పడిన గుంతల విషయం మా దృష్టికి వచ్చింది. ఇప్పటికే సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించడం జరిగింది. పది రోజుల్లోనే పనులు పూర్తి చేయిస్తాం. వర్షాల కారణంగా రోడ్డుపై గుంతలు పడుతున్నట్లు గుర్తించాం. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా అన్నిరకాల జాగ్రత్తలు తీసుకుంటున్నాం. త్వరలోనే మరమ్మతు పనులను చేపట్టి ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.

సంక్షిప్త సమాచారం



సీఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

సీఎంని కలిసిన ఎమ్మెల్యే పాయల

ఆదిలాబాద్ రూరల్, జూన్ 19: హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలను ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్‌లో పెండింగ్‌లో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిధుల విడుదల, కోర్టా-చనాక ప్రాజెక్టు భూసేకరణ నిధుల విడుదల, తదితర వాటి గురించి ప్రస్తావించారు. ఈ విషయాలపై సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

తెలంగాణ ఎడ్యుకేషన్ సెక్రెటరీని కలిసిన ఎమ్మెల్యే అనిల్

నేరడిగొండ/బోథ్, జూన్ 19: హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ ఎడ్యుకేషన్ సెక్రెటరీ బుర్ర వెంకటేశంను బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గంలో గల ఉపాధ్యాయుల కొరతపై చర్చించి త్వరగా ఉపాధ్యాయులను నియమించి తమ నియోజకవర్గ గిరిజన బిడ్డలకు నాణ్యమైన చదువును అందించేలా చూడాలని, అలాగే పాఠశాలల భవనాలను కోరగా.. సెక్రెటరీ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

● ఆర్‌ఎంపీలకు బోథ్ ఎమ్మెల్యే మద్దతు

అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆర్‌ఎంపీలపై అక్రమదాడులు, అరెస్టులను ఖండిస్తూ బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఆర్‌ఎంపీలు చేపట్టిన ధర్నాకు ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ మద్దతు తెలిపారు. పేదలకు నిస్వార్థంగా చేస్తున్న సేవలను చూడలేని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ దాడులు, అరెస్టులకు పాల్పడడం సిగ్గు చేటని ఆయన అన్నారు.

రేపు వాహనాల వేలంపాట

ఇచ్చోడ/సిరికొండ, జూన్, 19: ఇచ్చోడ మండల కేంద్రంలోని అబ్కారీశాఖ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11గంటలకు వాహనాల వేలంపాట ఉంటుందని ఎక్సైజ్‌శాఖ సీఐ అహ్మద్ తెలిపారు. గతంలో పట్టుబడ్డ వాహనాలకు సంబంధించి వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు ముందస్తుగా 50శాతం డిపాజిట్ కట్టవలసి ఉంటుందని, ఇందులో అబ్కారీశాఖ సూపరింటెండెంట్ హిమశ్రీ పాల్గొంటారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

'24న ఐటీడీఏ ఎదుట ధర్నా'

నేరడిగొండ, జూన్ 19: ఉట్నూర్ ఐటీడీఏ ఎదుట ఈనెల 24న ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడందెబ్బ) ఉమ్మడి జిల్లా కమిటీ అధ్యక్షుడు పుర్కబాపురావ్, రాష్ట్ర కార్యదర్శి కొడపనగేష్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ షెడ్యుల్డు ప్రాంతంలో మెగా స్పెషల్ డీఎస్సీతో పాటు ఏజెన్సీలో ఉన్న ఐటీడీఏ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

అవగాహనతోనే సికిల్ సెల్ నివారణ

● జిల్లా కలెక్టర్ రాజార్షి షా, సికిల్ సెల్ విభాగం రాష్ట్ర ఏడీ అమర్‌సింగ్ నాయక్ ● రిమ్స్ ఆడిటోరియంలో పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ రాజార్షిషా



ఉట్నూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

ఆదిలాబాద్ రూరల్, జూన్ 19: సికిల్ సెల్ వ్యాధి అనువంశికంగా వస్తుందని, దీన్ని నివారించాలంటే అవగాహనతోనే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రాజార్షి షా, సికిల్ సెల్ విభాగం రాష్ట్ర ఏడీ అమర్‌సింగ్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం ఆదిలాబాద్ సికిల్ సెల్ నివారణ, అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని రిమ్స్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలతో కలిసి కలెక్టర్ సైతం సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి లేదా సికిల్ సెల్ ఎనిమియా లేదా కొడవలి కణ రక్తహీనతను నివారించాలంటే అవగాహనతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్, రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, ఎన్సీడీ అధికారి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

● నివారణకు ప్రతీఒక్కరు కృషి చేయాలి : పీహెచ్‌సీ వైద్యుడు

ఆదిలాబాద్ రూరల్: సికిల్ సెల్ అనిమియా నివారణనకు ప్రతీఒక్కరు కృషి చేయాలని అంకోలి పీహెచ్‌సీ వైద్యుడు సర్ఫరాజ్ అన్నారు. బుధవారం రూరల్ మండలంలోని అంకోలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సికిల్ సెల్ అనిమియా ఎలిమినేషన్ మిషన్ ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సికిల్ సెల్ అనిమియా అనే వ్యాధి పూర్తిగా 2047 వరకు నివారించడానికి టార్గెట్ పెట్టుకుందన్నారు. ముఖ్యంగా ట్రైబల్ గ్రామాల్లో రక్త హీనతతో బాధపడుతున్న ప్రజలకు ఎనిమియా లక్షణాలు గుర్తించి అవగాహన కల్పించి వారికి రక్తం ఎక్కించడం సరైన మందులను ఇచ్చి వారిని ఆరోగ్యవంతులుగా చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందులో రూరల్ ఎంపీపీ గండ్రత్ రమేష్, ఎంపీటీసీ రమణ, మాజీ ఏఎంసీ అధ్యక్షుడు గంగయ్య, అంకోలి ప్రధానోపాధ్యాయుడు కండి నర్సయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు బొమ్మెత సుభాష్, వసంత, మర్సకొల లక్ష్మీబాయి, కొడప యశోద, ఆరోగ్య కార్యకర్తలు నల్ల ఈశ్వర్ రెడ్డి, ఈశ్వర్ దేవి, వేణుతాయి, ల్యాబ్ టెక్నీషన్ మడావి శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు పద్మ, కవిత, కౌసేల్య, గోదావరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● 'సికిల్ సెల్'ను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే బొజ్జు

ఉట్నూర్: ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో అనాధిగా జీవిస్తున్న గిరిజనులను సికిల్ సెల్ పీడించకుండా ఉండడానికి ఏర్పాటు చేసిన సికిల్ సెల్ ఎనిమియా మిషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న పీఎంఆర్సీ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ రాథోడ్ జనార్ధన్‌తో కలిసి హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సికిల్ సెల్ నియంత్రణ కోసం కృషి చేస్తున్నాయని అన్నారు. ఇందులో అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ కుడిమెత మనోహార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయ్ కుమార్, మెడికల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: సికిల్ సెల్ వ్యాధి నివారణపై ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని హెల్త్ అసిస్టెంట్ నరేందర్ అన్నారు. ప్రపంచ సికిల్‌సెల్ దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని తర్నం గ్రామంలో అవగాహన కార్యక్రమన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు పలు విషయాలను వివరించారు. దీనికి నివారణ ఒక్కటే మార్గమని సూచించారు. అనంతరం గ్రామస్థులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు గంగామణి, శ్యామల, ఆశ కార్యకర్త ఆనంద, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

భీంపూర్: సికిల్ సెల్ ఎనిమియా పిల్లలపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని ఎంపీపీ కుడిమేత రత్నప్రభ అన్నారు. బుధవారం మండలంలోని అందర్‌బంద్ ఆశ్రమ పాఠశాలలో సికిల్ సెల్, ఎనిమియా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భీంపూర్ మెడికల్ ఆఫీసర్ నిఖిల్‌రాజ్, మండల ఆరోగ్య విస్తరణ అధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్, తదితరులున్నారు.



వర్షాలు కురవడంతో జాలు వారుతున్న నీరు

పొచ్చెర జలపాతానికి జలకళ

భోథ్, జూన్ 19: మండలంలోని పొచ్చెర జలపాతం కొత్త వర్షపు నీటితో జలకళను సంతరించుకుంది. మండలంలో సోమవారం భారీ వర్షాలు కురవడంతో వాగుల్లోకి కొత్త నీరు వచ్చి చేరింది. దీంతో ఎండిపోయిన జలపాతం వాగు జలధార తిరిగి కొత్త నీటితో కళకళలాడుతోంది. వరదనీరు చేరడంతో పర్యాటకుల తాకిడి పెరిగే ఆస్కారం ఉంది.

నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

ఆదిలాబాద్ రూరల్, జూన్ 19: ఆదిలాబాద్ ఆర్టీసీ డిపోలో ఈనెల 20న ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కల్పన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ప్రజలు సలహాలు, సూచనలు, ఫిర్యాదుల కోసం సెల్ నెం. 9959226002 ద్వారా సంప్రదించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

● .. జాతీయ నులిపురుగుల నియంత్రణ కార్యక్రమం

ఆదిలాబాద్ రూరల్: ఈనెల 20న జాతీయ నులిపురుగుల నియంత్రణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లో డీఎంహెచ్‌వో కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1-19 వయస్సు గల పిల్లలు ప్రతీ ఒక్కరికి నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలను తీసుకోవాలని సూచించారు. వ్యాధులు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని అన్నారు. సమావేశంలో డీఐవో వైసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపు

ఆదిలాబాద్ రూరల్, జూన్ 19: రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువును మరో మూడు నెలల పాటు పొడగించినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు డీపీఆర్‌వో బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 30 వరకు గడువు ముగియనున్న నేపథ్యంలో జూలై 2024 నుంచి సెప్టెంబరు 2024 వరకు గడువు పొడగించడం జరిగిందని కమిషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అంతేకాకుండా కార్డును రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.

రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయం

● కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి ● ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు ● ఉట్నూర్‌లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఆదిలాబాద్, జూన్ 19(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఆశాకిరణం రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కుటుంబానికి రాహుల్ జన్మదినం పండుగ రోజన్నారు. అనేక త్యాగాలు చేసిన కుటుంబంలో జన్మించిన గొప్ప నాయకుడు రాహుల్‌గాంధీ అన్నారు. ఆయన చేసిన సాహసోపేతమైన భారత్‌జోడో యాత్ర, భారత్ న్యాయ్‌యాత్ర దేశ చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఆదిలాబాద్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో మైనస్ ఉన్న ఓటు బ్యాంకును లోక్‌సభ ఎన్నికల్లో ప్లస్‌గా మార్చుకున్నామన్నారు. ఏకంగా 77వేల ఓట్లను సాధించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. రాబోయే పంచాయతీ, మండల, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయఢంకా మోగించేలా కాంగ్రెస్ శ్రేణులంతా కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఇందులో లోక ప్రవీణ్‌రెడ్డి, గంగారెడ్డి, గుడిపెల్లి నగేష్, జహీర్‌రంజాని, శ్రీలేఖ, బేర కృష్ణారెడ్డి తదితరులున్నారు.



ఆదిలాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

● కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు కౌన్సిలర్లు

బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు కంది శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణంలోని 36వ వార్డు కౌన్సిలర్ గండ్రత్ రాజేందర్, 2వ వార్డు కౌన్సిలర్ సందనర్సింగ్‌లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా కృషి చేస్తామన్నారు.



ఉట్నూర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

● ఉట్నూర్‌లో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

ఉట్నూర్: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఉట్నూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ అభిమానులకు నాయకులకు తినిపించారు. ఈ కార్యక్రమలో లింగంపల్లి చంద్రయ్య, మహమ్మద్‌ఇక్బాల్, ఖయ్యుం, దూట రాజశేఖర్, నందం, రాధాబాయి, రాజమ్మ, సులోచన, తదితరులు పాల్గొన్నారు.

'విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు చర్యలు'

తలమడుగు, జూన్ 19: వర్షకాలం కావడంతో విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపడుతున్నట్లు సూపరింటెండెంట్ ఇంజనీర్ జైవం తరావు చౌహాన్ తెలిపారు. బుధవారం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అప్రకటిత విద్యుత్ కోతలను విధిస్తున్నారని కొందరు సబ్‌స్టేషన్ ముట్టడించారని, అయితే ఇందులో వాస్తవం లేదని అన్నారు. 17న ఉదయం 2.20 గంటల సమయంలో 33 కేవీ ఎన్‌హెచ్ పొచ్చెర సమీపంలో ఓ లారీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో అర్లి (టి) ఫీడర్ బ్రేక్‌డౌన్ అయిందని, సిబ్బంది వెంటనే అప్రమత్తమై తెల్లవారుజాములో కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఉదయం 8.40 గంటలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారని, అదేరోజు సాయంత్రం ఈదురు గాలులు వీయడంతో 33 కేవీ అర్లి(టి) ఫీడర్‌ను 132కేవీ ఆదిలాబాద్ సబ్‌స్టేషన్‌ను విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి మాన్యువల్‌గా ట్రిప్ చేశామని వెల్లడించారు. అదేరోజు రాత్రి 8.20 నుంచి 8.40 వరకు లైన్‌లో గుర్తించిన లోపాన్ని సరిచేయడానికి 20 నిమిషాల ఎల్‌సీ మాత్రమే తీసుకున్నామని, ఎక్కడా అంతరాయాలు లేవని స్పష్టంచేశారు. 18న సబ్‌స్టేషన్‌కు వచ్చిన కొందరు వినియోగదారులకు ఈ విషయాలను తెలియజేశామని తెలిపారు. తలమడుగు నుంచి రుయ్యాది వరకు 4కి.మీల కొత్త లైన్‌ను, రూ. 33లక్షలతో మంజూరు చేసి టెండర్ ప్రక్రియను మొదలు పెట్టామని తెలిపారు. ఈ లైన్ ద్వారా తలమడుగు ప్రాంతానికి 132 కేవీ ఇచ్చోడ సబ్‌స్టేషన్ నుంచి అత్యవసర పరిస్థితుల్లో అనగా 132 కేవీ ఆదిలాబాద్ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే లైన్ బ్రేక్‌డౌన్ అయినప్పుడు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరాను ఇవ్వడానికి చేయనున్నామని చెప్పారు.

టూటౌన్ ఎస్సైపై క్రమశిక్షణ చర్యలు

ఆదిలాబాద్ రూరల్, జూన్ 19: రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై లాల్ సింగ్ నాయక్‌పై ఉన్నతాధికారులు క్రమశిక్షణ చర్యలు చేపట్టారు. ఇది వరకే ఆయనపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఇటీవల సోషల్ మీడియాలో ఒక మతాన్ని కించపరిచేలా చేసిన పోస్టులు కూడా క్రమశిక్షణా చర్యలకు కారణమయ్యాయి. ఎస్పీ గౌస్ ఆలం ఆదేశాల మేరకు క్రమ శిక్షణా చర్యల్లో భాగంగా హెడ్ క్వార్టర్‌కు అటాచ్ చేస్తూ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి గురువారం మెమో జారీ చేశారు. ప్రస్తుతం లాల్ సింగ్ నాయక్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి ప్రధాన హెడ్ క్వార్టర్ లో విధులు నిర్వహించాలని ఆదేశించినట్లు డీఎస్పీ తెలిపారు.

చిరుత పులి దాడిలో ఎద్దు మృతి


చిరుత దాడిలో మృతి చెందిన ఎద్దుకు పోస్టుమార్టం నిర్వహిస్తున్న దృశ్యం

తలమడుగు , జూన్ 19: మండలంలోని కుచలాపూర్ అడవి శివారు ప్రాంతంలో చిరుత పులి దాడిలో కుచలాపూర్ గ్రామానికి చెందిన కల్యాణం ఆశన్న ఎద్దు మేతకు వెళ్లి చిరుతపులి దాడిలో మృతి చెందినట్లు రైతు ఆశన్న తెలిపారు. ఈ విషయమై అడవిశాఖ అధికారులకు మండల పశువైద్యాధికారికి తెలియజేయడంతో బుధవారం అడవిశాఖ అధికారులు కుచలాపూర్ అడవుల్లో గాలింపు చర్యలు చేపట్టగా అడవిప్రాంతంలో ఆశన్నకు చెందిన ఎద్దు లభ్యమైందన్నారు. అదే విధంగా చుట్టూ పక్కల ప్రాంతాల్లో చిరుత సంచరించినట్లు అడుగులు కనబడ్డాయని, అటు డిప్యూటీ రేంజ్ అధికారి రణవీర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు గ్రామీణ ప్రజలు గుంపులుగా వెళ్లాలని సూచించారు. అడవిలో పశువులు మేపే పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనంతరం చిరుతపులి దాడిలో మృతి చెందిన ఎద్దుకు మండల పశువైద్యాధికారి దౌద్రం రాథోడ్ పోస్టుమార్టం నిర్వహించారు. చిరుతపులి దాడిలో మృతి చెందిన ఎద్దుకు నష్ట పరిహారం కింద రైతుకు ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తులు కోరారు. ఇందులో అటవీ శాఖ అధికారులు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

డీఈవోకు జీవో కాపీల అందజేత

ఆదిలాబాద్ రూరల్, జూన్ 19: ప్రైవేట్ పాఠశాలలో బుక్స్ ఎంఆర్పీ ధరలకు పిల్లలకు అందించవచ్చని నో లాస్ నో ప్రాఫిట్ బేస్ మీద పాఠశాలలో బుక్స్‌లు ఉంచుకోవచ్చని పిల్లలకు సప్లై చేయొచ్చని ఈ విషయమై ప్రైవేటు పాఠశాలలు కోర్టుకు వెళ్లి సాధించిన కోర్టు ఆర్డర్ కాపీలను బుధవారం డీఈవో ప్రణీతకు అందజేశారు.గవర్నమెంట్ జీవోను కూడా ప్రైవేట్ పాఠశాలలో కౌంటర్ పెట్టి పిల్లలకు నో లాస్ నో ప్రాఫిట్, డిస్కౌంట్ ధరలు అమ్మవచ్చని ఉన్న జీవో కాపీలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దురగినేని పవన్ రావ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బద్దం పురుషోత్తం రెడ్డి, జిల్లా ట్రెజరర్ దేవేందర్ పటాస్కర్, అమీరుద్దీన్, ఫైజల్ పాల్గొన్నారు.

బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

ఆదిలాబాద్ రూరల్, జూన్ 19: బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పిచేలా ప్రతీఒక్కరు సహకరించాలని కార్మిక శాఖాధికారి రాజారాం కోరారు. బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా రైల్వే ఇన్‌స్పెక్టర్ పాస్వాన్‌తో సమావేశమై బడిబాట లక్ష్యాలను తెలిపారు. కార్యక్రమంలో కార్మిక శాఖాధికారులు జగదీష్ రెడ్డి, వినోద్, డీసీపీవో రాజేంద్ర ప్రసాద్,పాల్గొన్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



ఇట్లు మీ సినిమా

ఇంద్రసెంటర్ మాల్ - పంజాగుట్ట 11.25am | సినిమాక్స్ - బాలానగర్ 1.20pm | 5.30pm | 12.30pm

GANESH BHARI 9296509333

రేపే బ్రహ్మాండమైన విడుదల



మరణం

KARMA PAYS

JUNE 21 2024

OCEAN FILM ENTERTAINMENT THROUGH V.R.KOLLI 9849761038/9966973749

రేపే బ్రహ్మాండమైన విడుదల



సీతా కళ్యాణ వైభోగమే

సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,6.00

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

శ్రీకృష్ణ 70 - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

DREAM GATE PRODUCTIONS THRO PARAMJYOTHI FILMS 98480 28739

రేపే బ్రహ్మాండమైన విడుదల



హనీమూన్ ఎక్స్‌ప్రెస్

రేపే విడుదల


సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,6.00

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00am

SUNCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

రేపే బ్రహ్మాండమైన విడుదల



UPENDRA'S CULT BLOCKBUSTER

ఉపేంద్ర A

చందు ఎంటర్‌టైన్‌మెంట్స్ రిలీజ్

దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

CHANDU ENTERTAINMENTS 9912499933

రేపే బ్రహ్మాండమైన విడుదల



BASED ON A TRUE STORY

ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు - 500143

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.15,6.15

RUSHIKESHWAR FILM DISTRIBUTOR 9849076540

రేపే బ్రహ్మాండమైన విడుదల



OMG O MANCHI GHOST

శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

రేపే బ్రహ్మాండమైన విడుదల



అంతిమ తీర్పు

లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.30am

PARAM JYOTHI FILMS 9848028739


ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



సందేహం

VISHNU VARSHINI CREATIONS THRO MEGANA FILMS 9246585220/8897666661


రేపే బ్రహ్మాండమైన విడుదల



నింద A KANDRAKOTA MYSTERY

సంధ్య 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound



కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోస్ సభ్యులు

ఆదిలాబాద్, జూన్ 19(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినందుకు ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ప్రశంస పత్రాన్ని పొందిన జిల్లా కలెక్టర్ రాజార్షిషాను టీఎన్జీవోస్ సభ్యులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల విధులను సజావుగా నిర్వహించడంతో పాటు విజయవంతం చేసిన ఉద్యోగులందరికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంద అశోక్, ఎ.నవీన్‌కుమార్‌లు మాట్లాడారు.

'విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి'

బజార్‌హత్నూర్, జూన్ 19: విద్యార్థుల శారీరక మానసిక ఆరోగ్యంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని మండల ప్రభుత్వ వైద్యాధికారి భీంరావు అన్నారు. బుధవారం ప్రపంచ సికిల్ సెల్ నివారణ, అవగాహన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో జడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో అతుల్ కుమార్, హెచ్‌ఎం ప్రకాష్. వార్డెన్ కృష్ణారావు, తదితరులున్నారు.

పరేడ్ గ్రౌండ్‌లో వైద్య శిబిరం

ఆదిలాబాద్ రూరల్, జూన్ 19: ప్రతీరోజు విధుల్లో తీరిక లేకుండా ఉండే పోలీసులు, వారి కుటుంబ సభ్యుల కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసింది. ఈ శిబిరాన్ని డీఎస్పీ జీవన్ రెడ్డి ప్రారంభించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిర్విరామంగా విధులు నిర్వహించిన పోలీసుల కోసం ఈ ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

స్థానిక నాయకులపైనే అభ్యర్థుల ఖరారు : ఎంపీ

ఉట్నూర్, జూన్ 19: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు అభ్యర్థుల ఖరారు చేసే బాధ్యత ఆయా గ్రామాల స్థానిక కార్యకర్తలు, నాయకుల పైనే ఆధారపడి ఉంటుందని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి నగేష్ విజయోత్సవ అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో విజయం సాధించడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో కుయుక్తులు చేసినప్పటికీ జిల్లా ప్రజలు మోదీ నాయకత్వంలోని బీజేపీ అభ్యర్థికి తమ ఓట్లు వేసి గెలిపించారని అన్నారు. పార్లమెంట్ నియోజక వర్గం ప్రజలందరికి రుణపడి ఉండడంతో పాటు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ పరిధిలోని బోథ్, ఆసిఫాబాద్, ఖానాపూర్ నియోజక వర్గాలపై నమ్మకం పెట్టుకుని మెజార్టీతో విజయం సాధిస్తామని భావించిందని, అద్భుత ప్రకటనలు చేసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మలేదన్నారు. పార్లమెంట్ పరిధిలోని కార్యకర్తల కష్టానికి వెల కట్టలేమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం, మండల అధ్యక్షుడు రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, వైస్ ఎంపీపీ దావులే బాలాజి, మాజీ జడ్పీటీసీలు సాడిగే గంగన్న, వాఘ్మారే జగ్జీవన్, మాజీ ఎంపీపీ ఆడే దండల్ నాయక్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


ఉట్నూర్‌లో మాట్లాడుతున్న ఎంపీ గోడం నగేష్

● 'గిరిజన గ్రామాల రోడ్ల నిర్మాణానికి కృషి'

తలమడుగు: గిరిజన గ్రామాలన్నింటికీ లింక్ రోడ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని ఎంపీ నగేష్ అన్నారు. బుధవారం మండలంలోని సకినాపూర్ గ్రామానికి చెందిన యువకులు ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బరంపూర్ నుంచి సకినాపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మించాలని కోరారు. అదే విధంగా బరంపూర్ నుంచి అర్లి(కె) బ్రిడ్జి నిర్మాణంతో పాటు రోడ్డు నిర్మించాలని ఎంపీ నగేష్‌ను వారు విన్నవించారు. వెంటనే స్పందించిన ఎంపీ ప్రతి గిరిజన గ్రామాలకు లింకు రోడ్ల నిర్మాణం చేపడతామని హామీనిచ్చారు. ఇందులో జిల్లా నాయకులు కనపర్తి చంద్రకాంత్, బొండ్ల వెంకట స్వామి, మెస్రం నగేష్, సురేందర్, ఉమారావు, రాహుల్‌రాజు, కుమ్ర హన్మాండ్లు, సోమన్న, ఆత్రం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

ఇచ్చోడ, జూన్, 19: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిమూద్‌ఖాన్, మండల కన్వీనర్ కళ్లెం నారాయణరెడ్డి, ఎస్టీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొమురం కొటేష్, డీసీసీ జనరల్ కార్యదర్శి గుమ్మడి భీంరెడ్డి, నాయకులు నాగరాజు, శివకుమార్, మధుకర్, ప్రవీణ్, ఆశన్న, వహీద్, జబ్బార్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: బోథ్ మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. రాహుల్ గాంధీ 54వ పుట్టిన రోజును పురస్కరించుకుని మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీప భవిష్యత్తులో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి మరింత ముందుకు పోతుందని, భవిష్యత్తు ప్రధాని అని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చంటి, ఎంపీటీసీ షేక్ వైస్ ఎంపీపీ లింబాజి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు

ఇంద్రవెల్లి: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఇందులో మాజీ ఎంపీటీసీ భవలే సత్యానంద్, నాయకులు సోమోరే నాగోరావు, సోన్ కాంబ్లే జితేందర్, ఎం.డి.జహార్, తులసిరామ్, తదితరులు పాల్గొన్నారు.

మావల: తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని కేఆర్‌కే కాలనీలోని వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వృద్ధులతో కలిసి కేక్‌కట్ చేశారు. అనంతరం వృద్ధుల ఆరోగ్య యోగక్షేమాలను స్వయంగా అడిగి తెలుసుకుని నాయకులతో కలిసి పండ్లను పంపిణీ చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత్ జోడో యాత్రతో దేశాన్ని ఏకం చేసి నియంత మోదీ పాలనపై యుద్ధం చేస్తున్న రాహుల్ గాంధీ ప్రతి ఒక్క కాంగ్రెస్ వాదికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో మండల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యువజన జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్‌రెడ్డి, మావల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, దామోదర్‌రెడ్డి, నలిమేల నవీన్‌రెడ్డి, కొరటి ప్రభాకర్, కుర్ర నరేష్, తదితరులు పాల్గొన్నారు.

'పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వద్దు'

తలమడుగు, జూన్ 19: వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పనులు చేపట్టాలని ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని చర్చి కాలనీలో చేపడుతున్న మురికి కాలువల మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గత సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండల కేంద్రంలోని చర్చి కాలనీలో వర్షపు నీరు ఇండ్లలోకి వెళ్లి నిత్యవసర సరుకులతో ఆహార ధాన్యాలు తడిసి ముద్దాయ్యాయని కాలనీ వాసులు ఎంపీడీవోకు, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన వెంటనే అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. అదే విధంగా రుయ్యాడి రైల్వే గేట్ వద్ద మురికి కాలువ మరమ్మతు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో వినోద్‌కుమార్, పంచాయితీ సెక్రటరీ అశోక్‌కుమార్, కారోబార్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలకు అందుబాటులో ఉండాలి'

తాంసి, జూన్ 19: మండలంలోని ఆయా ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ సేవలు అందించాలని ఎంపీడీవో గడ్డం మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం తాంసి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల అధికారులు, కారోబార్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతీ అధికారి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజా పాలనలో ఇచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా గృహలక్ష్మీ పథకంలో దరఖాస్తు చేసినప్పటికీ జీరో బిల్లు రాని విద్యుత్ వినియోగదారులు తమ డాక్యుమెంట్లను మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. గృహలక్ష్మీ పథకం లబ్ధిదారులు తప్పనిసరిగా రేషన్ కార్డులో పేరు నమోదు అయి ఉండాలని సూచించారు. ఉపాధి పనికి వచ్చే ప్రతీఒక్కరికి జాబ్ కార్డును అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రవీందర్, అధికారులు సంపూర్ణ, ఏపీవో విజయ, పుష్ప తదితరులున్నారు.

కొనసాగుతున్న 'మిషన్ భగీరథ' సర్వే

బోథ్, జూన్ 19 : మండలంలోని కనుగుట్ట గ్రామంలో బుధవారం మిషన్ భగీరథ ఇంటింటా సర్వేను నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతుందా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



నిర్మల్ జిల్లాలో ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు


జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న కాంగ్రెస్ మైనారిటీ సెల్


ఖానాపూర్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

నిర్మల్ అర్బన్, జూన్ 19 : కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ సంయుక్త కన్వీనర్ ఎంబడి రాజేశ్వర్, రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అజార్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు జునైద్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షులు మతిన్, కాంగ్రెస్ నాయకులు అల్తాఫ్ కీజర్, సత్యపాల్‌రెడ్డి, కే.గణేష్, భూమేష్, ఫజల్ హష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ : కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖానాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్ మాట్లాడుతూ... భారతదేశంలో ప్రతి సామాన్యుడి కష్టాన్ని తెలుసుకునేందుకు భారత్ జోడోయాత్ర ద్వారా కొన్ని వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన ఘనత రాహుల్‌గాంధీకే దక్కుతుందన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర ప్రభావమే దేశాన్ని ఏకం చేసిందని ఆయన కొనియాడారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో భవిష్యత్తు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొనికెని దయానంద్, మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, మండల కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ మజీద్, మైనార్టీ మండల అధ్యక్షులు సలీం ఖాన్, సీనియర్ నాయకులు అమానుల్లా ఖాన్, జన్నారపు శంకర్, తోట సత్యం, లక్ష్మీపతిగౌడ్, అద్వాల శంకర్, మైన శ్రీనివాస్, అశోక్, మ్యాదరి రాజేశ్వర్, మీర్జాబేగ్, షారుక్ ఖాన్, అజీజ్, తదితరులున్నారు.

దస్తురాబాద్ : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరై కాంగ్రెస్ నాయకులతో కలిసి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత్ జోడోయాత్రలో రాహుల్ గాంధీ దేశ ప్రజల సమస్యలు వింటూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్, ఎంపీపీ సింగరి కిషన్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రమేష్ వర్మ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుండా నరేష్, నాయకులు శ్రీనివాస్, రమేష్ రావు, శాంతన్‌రెడ్డి, చుంచు వెంకన్న, శివయ్య, రాజేశం, ముడికే మల్లేష్ యాదవ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్ : మండలంలో గల స్వర్ణలో మాజీ సర్పంచ్ ఆది కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ పుట్టిన రోజును గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి ఈ సందర్భంగా మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిరుపేదల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ పుట్టిన రోజు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిన్నారెడ్డి, జావిద్, సాజిద్, లక్ష్మణ్, మసూద్‌లతో పాటు తదితరులు ఉన్నారు.

భైంసా రూరల్ : భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రియతమ నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య బృందంతో కలిసి రోగులకు పండ్లు ఫలాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే, టౌన్ ప్రెసిడెంట్ షాహిద్ భాయ్, ఎంఎ లతీఫ్, జనరల్ సెక్రటరీ గోవర్ధన్, మాజీ ప్రెసిడెంట్ సాయబ్ రావ్, విలాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.



ద్విచక్రవాహనం.. ఆటో ఢీ ఒకరి మృతి

నర్సాపూర్(జి), జూన్ 19 : మండలంలోని రాంపూర్ గ్రామానికి మధ్యన నేషనల్ హైవే రోడ్డు 61 పైన ఎదురుగా వస్తున్న ఆటోను, ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో అద్దేకార్ క్రాంతికుమార్ సంఘటన స్థలంలో మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రానికి చెందిన అద్దెకార్ క్రాంతి కుమార్(30) ఉదయం నిర్మల్ నుంచి భైంసా వైపు తన బైక్‌పై వెళ్ళుచుండగా మార్గమధ్యలో గుండంపల్లి ఎక్స్ రోడ్డుకి, రాంపూర్ గ్రామానికి మధ్యన ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. క్రాంతికుమార్‌కు తల వెనుక భాగంలో రక్తపు గాయం కావడంలో క్రాంతి కుమార్ అక్కడికక్కడే ప్రమాద స్థలంలోనే మరణించాడని క్రాంతికుమార్ మేనల్లుడు బత్తుల నరేష్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మునిగెల హన్మాండ్లు తెలిపారు.


రాంపూర్ గ్రామం నేషనల్ హైవేపై అద్దేకార్ క్రాంతికుమార్ మృతదేహం

నీట్‌పై స్పందించాలని ప్లకార్డులతో నిరసన

● పీడీఎస్‌యూ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే మహేందర్

నిర్మల్ అర్బన్, జూన్ 19 : ఎంబీబీఎస్, ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే నీట్-యూజీ ఎంట్రన్స్‌లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించి దేశవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నెలకొన్న అనుమానాలకు దేశ ప్రధానిమోదీ స్పందించకపోవడాన్ని నిరసిస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వద్ద ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు అన్నారు. బిహార్‌లో రూ. 30 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని, ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ కేంద్రం నరేంద్రమోదీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని నరేంద్రమోదీ ప్రభుత్వంపై వారు మండిపడ్డారు. నీట్ కోచింగ్ సెంటర్ల అనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీకి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు పవార్ కిరణ్, విద్యార్థులు భూమిక, కావ్య, స్పందన, అఖిల, అనూష, తదితరులు పాల్గొన్నారు.



బార్డర్‌లో భారీ పేకాట అడ్డా!

- మహారాష్ట్ర సరిహద్దులో జోరుగా పేకాట
- రోజుకు లక్షల్లో జూదం
- మూడు ఉమ్మడి జిల్లాల నుంచి తరలుతున్న జూదరులు
- జూదరులకు సకల సౌకర్యాలు
- ఆఫీసర్‌లకు భారీగా ముడుపులు

నిర్మల్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : జిల్లా సరిహద్దున మహారాష్ట్రలోని అప్పారావుపేట్ గ్రామశివారులో హైటెక్ పేకాట క్లబ్ నడుస్తోంది. ఇక్కడ ప్రతీరోజు కోట్ల రూపాయలతో జూదం సాగుతున్నట్లు చెబుతున్నారు. మహారాష్ట్ర రాజకీయ నేతల అండతో ఈ క్లబ్ దర్జాగా సాగుతున్నట్లు ఆరోపణలున్నా యి. అయితే నిర్వాహకులు కేటీ పేరిట పేకాట జూదం ఆడే టేబుల్స్ నుంచి ప్రతీరోజు యాభై లక్షల వరకు సంపాదిస్తున్నట్లు చెబుతున్నారు. 24 గంటల పాటు జూదరులకు ఈ క్లబ్ తెరిచే ఉంటుంది. ఇక్కడ జూదరులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఇందులో భాగంగానే ఏసీ సౌకర్యంతో పాటు మందు, విందుభోజనాన్ని ఉచితంగానే అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే రాత్రివేళ నిద్రించేందుకు కూడా వీరికి సౌకర్యాలు సమకూరుస్తున్నారు. బ్రేక్‌ఫాస్ట్ నుంచి నైట్‌డిన్నర్ వరకు అంతా నిర్వా హకులే చూసుకుంటున్నారు. ఇక్కడ జూదం ఆడేందుకు ఉమ్మడి ఆదిలా బాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల నుండి ప్రతీరోజు వందల మంది జూదరులు తరలివస్తుంటారు. అయితే ఈ క్లబ్ నిర్వాహకులు సంబంధిత ఆఫీసర్‌లకు పెద్దమొత్తంలో లంచాలు ఇస్తున్నట్లు ఆరోపణ లున్నాయి. మహారాష్ట్ర పోలీసు అధికారులకు అలాగే ఇతర సంబంధిత అధికారులకు ఈ క్లబ్ నిర్వాహకులు పెద్దమొత్తంలో మామూళ్లు అంది స్తున్న కారణంగానే ఈ క్లబ్ దర్జాగా కొనసాగుతున్నట్లు సమాచారం. కాగా ఇటీవల అప్పారావుపేట్‌కు ఆనుకొని ఉన్న సారంగాపూర్ ఎస్సైని సస్పెండ్ చేయడానికి ఈ పేకాటక్లబ్ వ్యవహారం కూడా ఓ కారణంగా చెబుతున్నారు. ఈ క్లబ్‌లో పేకాట ఆడేందుకు మహారాష్ట్రలోని పలు జిల్లాల నుంచి కూడా జూదరులు పెద్దసంఖ్యలోనే తరలివస్తుంటారు. ప్రతీరోజు 4,500ల మంది కన్నా ఎక్కువగానే జూదరులు ఇక్కడ పేకాట జూదం ఆడుతుంటారని పేర్కొంటున్నారు. మొత్తం 50 టేబుళ్లకు పైగా ఏర్పాటు చేసి జూదరులతో రమ్మీ, త్రీకార్డ్స్ ఆడిపిస్తుంటారని చెబుతు న్నారు. ఒక్కో టేబుల్ నుంచి పెద్దమొత్తంలో కేటీ పేరిట నిర్వాహకులు వసూలు చేస్తారని ఈ క్లబ్‌లో ఎంట్రీఫీజుతో పాటు టేబుల్‌ఫీజును సైతం పెద్దమొత్తంలోనే వసూలు చేస్తున్నారని అంటున్నారు. అయితే జిల్లా సరిహద్దులో ఈ క్లబ్ ఉన్న కారణంగా నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలకు చెందిన జూదరులంతా సారంగాపూర్ మార్గం గుండా అప్పా రావుపేట్‌కు చేరుకుంటున్నారు. సరిహద్దులో పోలీసుల తనిఖీల సందర్భంగా వీరి నుంచి పెద్దమొత్తంలో నగదు పట్టుబడుతున్నప్పటకీ చర్యలు తీసుకోవడం లేదన్న ఫిర్యాదులు ఉన్నాయి. నిర్మల్, సారంగా పూర్ మార్గం అప్పారావుపేట్‌లో జూదం ఆడే జూదరులకు రాజమార్గం గా మారిందంటున్నారు. ప్రతిరోజు చాలా ఖరీదైన కార్లు ఈ రోడ్డు గుండా వెళ్తుంటాయి. ఈ కార్లన్నీ నేరుగా అప్పారావుపేట్‌కే వెళ్తుంటా యని స్థానికులు చెబుతున్నారు.

మూడు ఉమ్మడి జిల్లాల నుంచి వరుస కడుతున్నారు

కాగా జిల్లా సరిహద్దున ఉన్న అప్పారావుపేట్‌లో గల పేకాటక్లబ్‌కు ఎక్కువగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు కరీంనగర్, నిజామా బాద్ జిల్లాలకు చెందిన వందలాది మంది పేకాట జూదరులు ప్రతీరోజు తరలివెళ్తున్నారని అంటున్నారు. ఒక్కోవ్యక్తి రెండు మూడు రోజుల పాటు ఇక్కడి క్లబ్‌లోనే మకాం వేసి పేకాట జూదంలో మునిగి తేలుతు న్నారని పేర్కొంటున్నారు. లక్షల రూపాయల్లో సాగు ఈ పేకాట జూదం ఎన్నో కుటుంబాలను కుప్పకూలుస్తుందని అంటున్నారు. కొంతమంది ఆస్తులు అమ్మేసి, అప్పులు చేసి ఈ క్లబ్‌లో పేకాట జూదం ఆడుతు న్నారని చెబుతున్నారు. ఖరీదైన కార్లలో హంగు, ఆర్భాటంతో పేకాట జూదరులు నిర్మల్ - సారంగాపూర్ మార్గం గుండా ప్రతీరోజు ర్యాలీగా అప్పారావుపేట్‌కు వెళ్తుంటారని స్థానికులు పేర్కొంటున్నారు. అయితే ఈ క్లబ్‌లో కనీసం ఐదు లక్షల నుంచి 10 లక్షల రూపాయలు లేకుండా ఎంట్రీ కావడం సాధ్యం కాదంటున్నారు. మొదట ఎంట్రీఫీజును చెల్లిం చిన తర్వాతే లోపలికి అనుమతిస్తారని ఆ తర్వాత టేబుల్ కేటా యించాలంటే కూడా కొంత మొత్తం డిపాజిట్ చేయాల్సి ఉంటుం దని చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాల్లో పేకాట క్లబ్‌లను మూసి వేయ డమే కాకుండా పోలీసులు తరుచుగా దాడులు చేస్తున్న కారణంగా జూదరులంతా అప్పారావు పేట్ క్లబ్ వైపుకు దృష్టి సారించి లక్షల రూపాయల్లో జూదం ఆడుతున్నారని పేర్కొంటున్నారు. పొరుగు జిల్లాల లోని జూదరులను ఇటువైపు రప్పించేందు కోసం క్లబ్ నిర్వాహకులు ఏజెంట్లను కూడా నియమించుకున్నారని అంటున్నారు. ఈ ఏజెంట్లు ఇతర జూదరుల నుంచి సమాచారం తెలుసుకుంటూ వారికి ఫోన్లు చేసి ఇక్కడికి రప్పిస్తున్నారని వివరిస్తున్నారు.

జూదరులకు సకల సౌకర్యాలు

అప్పారావుపేట్ క్లబ్‌లో జూదరులకు సకల సౌకర్యాలు సమకూరుస్తు న్నారు. అటవీప్రాంతంలో ఉన్న ఈ క్లబ్‌లో అన్ని హైటెక్ సౌకర్యాలేనని చెబుతున్నారు. ఏసీ సౌకర్యంతో పాటు బార్ అండ్ రెస్టారెంట్ తరహాలో మద్యం అందించే సౌకర్యం అలాగే వెజ్, నాన్ వెజ్ భోజన సౌకర్యాన్ని అలాగే నిద్రించేందుకు ఖరీదైన గదులు, బెడ్ సౌకర్యాన్ని కూడా ఈ క్లబ్‌లో జూదరుల కోసం ఫ్రీగా అందుబాటులో ఉంచారంటున్నారు. ఒక్కో జూదరుడు మూడు నాలుగు రోజులు ఇక్కడే ఉండేందుకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను అందుబాటులో ఉంచారని పేర్కొన్నారు.

నూతన కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యేలు

నిర్మల్ కల్చరల్, జూన్ 19 : జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అభిలాష అభినవ్‌ను బుధవారం నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతించారు. స్థానిక సమస్యలు కలెక్టర్‌తో చర్చించి పరిష్కరించాలని కోరారు. జిల్లా నూతన కలెక్టర్ అభిలాష అభినవ్‌ను ఆప్ కన్వీనర్ సయ్యద్ హైదర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్ఛం అందించారు.

బాధితులకు మొబైల్ ఫోన్ల అప్పగింత



ఫోన్లు అందజేస్తున్న ఇన్‌స్పెక్టర్ గోపీనాథ్

నిర్మల్ కల్చరల్, జూన్ 19 : సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించిన 31 మంది బాధితులకు బుధవారం ఎస్పీ జానకి షర్మిల మొబైల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎస్పీ ఈ పోర్టల్ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఇప్పటి వరకు 733 మంది ఫోన్లు గుర్తించి వారికి అందజేసినట్లు చెప్పారు. ఐటీ కోర్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

సాయిబాబా ఆలయంలో నిత్యాన్నదానం



నిర్మల్ కల్చరల్, జూన్ 19 : జిల్లాకేంద్రంలోని గండిరామన్న సాయిబాబా ఆలయంలో బుధవారం నిత్యాన్నదానం నిర్వహించారు. సామాజిక సేవా దృక్పథంతో నిత్యాన్నదాన కార్యక్రమం భక్తులకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. లక్కడి జగన్మోహన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, ఎం. కౌశిక్ రెడ్డి, ముత్యం సంతోష్ గుప్తా, శశిధర్, సాయి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నూతన సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

నిర్మల్ కల్చరల్, జూన్ 19 : సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో నూతనంగా నిర్మించతలపెట్టిన సైన్స్‌ల్యాబ్‌కు బుధవారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు. పీఎం శ్రీ నిధులు 13.50 లక్షలతో ల్యాబ్ నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిర్మల్ మండలం డ్యాంగాపూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. నాయకులు వి.సత్యనారాయణగౌడ్, ఎంపీపీ బర్ల మానస హరీష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సరికెల గంగన్న, మార గంగారెడ్డి, జమాల్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



నిర్మల్ కల్చరల్, జూన్ 19 : ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. నాయకులు ఆయన వెంట ఉన్నారు.

రామోజీరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఐకేరెడ్డి


రామోజీకి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఐకే రెడ్డి

నిర్మల్ కల్చరల్, జూన్ 19 : ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత స్వర్గీయ రామోజీరావు కుటుంబ సభ్యులను బుధవారం మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పరామర్శించారు. రామోజీ మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటించి ఆయన సేవలను కొనియాడారు. ఆయన మృతి పత్రికా సినీ రంగానికి తీరని లోటన్నారు. లోక భూమారెడ్డి పరామర్శించిన వారిలో ఉన్నారు.

యోగాతో ఏకాగ్రత.. విజ్ఞానం


యోగా అభ్యసిస్తున్న విద్యార్థులు

నిర్మల్ కల్చరల్, జూన్ 19 : యోగా సాధనతో ఏకాగ్రత, విజ్ఞానాభివృద్ధి సాధ్యమని ఆయుష్ విభాగాధిపతి డాక్టర్ గంగాదాస్ అన్నారు. బుధవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో యోగాతో సాధికారిత అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యోగాతో ప్రశాంతత చేకూరుతుందన్నారు. ప్రపంచ దేశాలు సైతం యోగాకు ప్రాధాన్యతనిస్తున్నాయన్నారు. ప్రజలు యోగాపై అవగాహన పెంచుకొని నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. యోగ గురువు అన్నపూర్ణ బాలికలకు యోగాసనాలు పరిచయం చేశారు. ప్రధానోపాధ్యాయుడు మూడారపు పరమేశ్వర్, ఆయుష్ సహాయకులు డి. ఫణిందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల శిక్షణ శిబిరం ప్రారంభం

ఖానాపూర్, జూన్ 19 : ప్రాథమిక విద్యపై అంగన్‌వాడీ టీచర్లకు నిర్వహించనున్న మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని బుధవారం సీడీపీవో సరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు పరిధిలోని 35 మంది అంగన్‌వాడీ టీచర్లు హాజరైనట్లు ఆమె పేర్కొన్నారు. ఈ శిక్షణ శిబిరం మూడు రోజులపాటు కొనసాగుతుందని సరిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీలత, నిర్మల, శ్యామలలు పాల్గొని అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు.

ఉపాధిహామీ డబ్బులు పడేలా చూడాలని వినతి

కుభీర్, జూన్ 19 : మండలంలోని పల్సి గ్రామానికి చెందిన పలువురు వికలాంగుల కార్మికులు తమకు ఉపాధిహామి డబ్బులు పడేలా చూడాలని బుధవారం మండల కేంద్రం కుభీర్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఉపాధిహామి పనిచేసిన తమకు వారానికి డబ్బులు పడడం లేదని, చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అధికారులు తమకు డబ్బులు పడేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. రాజేందర్, డి. బాలాజీ, ఎం. గజ్జారాం, సాగరాబాయి, గంగారాం, తులసీదాస్ తదితరులున్నారు.


ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

రైతుల గోడు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం

- రూ. 2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలి
- సకాలంలో రైతు భరోసా ఇవ్వలేని అసమర్థ సీఎం రేవంత్‌రెడ్డి
- భూ ఆక్రమణలకు పాల్పడే వారిని వదిలిపెట్టం
- బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, అధికారంలోకి వచ్చి ఆరునెలలు గడుస్తున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారి సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. ముఖ్యంగా గత ప్రభుత్వం కంటే మెరుగైన పెట్టుబడి సహాయాన్ని అందజేస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. బుధవారం నిర్మల్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు భరోసా పథకం కింద రైతులందరికీ ఎకరానికి రూ. 15 వేల పెట్టుబడి సహాయాన్ని ఇస్తామని చెప్పి నేటికీ రైతుల ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా జమ చేయలేదన్నారు. గత రబీ సీజన్‌లో కూడా పూర్తిస్థాయిలో రైతుబంధు ఇవ్వలేదని ఆరోపించారు. కేవలం 5 ఎకరాల లోపు రైతులకు మాత్రమే పంట పెట్టుబడి సహాయాన్ని అందజేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతులందరికీ రైతుబంధు ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు విధించకుండా ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు రైతు భరోసా అందజేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అలాగే రైతులకు ఇచ్చిన మరో ముఖ్యమైన హామీ రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి కూడా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి విధివిధానాలను ఖరారు చేయలేదన్నారు. వచ్చే పంద్రాగస్టు లోపు రాష్ట్ర రైతాంగానికి రుణమాఫీ చేస్తామని దేవుళ్లపై ప్రమాణం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు రుణమాఫీ కోసం ఎన్ని నిధులు సమకూర్చారని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులను మంగళవారమే రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ అమలు చేయడంలో జాప్యం చేస్తుండడంతో బ్యాంకర్లు తీసుకున్న రుణాలను చెల్లించాలని రైతులపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పంట పెట్టుబడి కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొన్నదని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఒకే విడతలో రుణమాఫీని పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే నియోజకవర్గంలో భూ ఆక్రమణలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వ భూములను ఆక్రమించేవారు ఎంతటి వారైనా చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

చెరువు శిఖం భూములతో పాటు దేవాలయాలకు సంబంధించిన భూములను కొందరు అక్రమార్కులు కబ్జా చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే నిర్మల్ మున్సిపాలిటీలో అక్రమంగా నియమించిన 42 మంది పారిశుధ్య కార్మికుల ఉద్యోగాలకు సంబంధించి అక్రమాలకు పాల్పడ్డ వారిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. దీనిపై న్యాయపోరాటం చేసి అక్రమాలకు పాల్పడ్డ వారికి శిక్షపడేలా చూస్తానన్నారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు వి. సత్యనారాయణగౌడ్, సరికెల గంగన్న, జమాల్, పద్మాకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

దస్తురాబాద్, జూన్ 19 : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలతో నిర్మాణ పనులను చేపడుతోందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని సూచించారు. అనంతరం భూత్కూర్ గ్రామంలో నూతన పైప్‌లైన్ ప్రారంభించారు. ప్రతి గడపకు నీరు అందే విధంగా చూసుకుంటామన్నారు. పేదల సంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సింగరి కిషన్, వైస్ ఎంపీపీ భూక్యా రాజునాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గం మల్లేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు గుండా నరేష్, నాయకులు శ్రీనివాస్, రమేష్‌రావు, శాంతన్‌రెడ్డి, చుంచు వెంకన్న, శివయ్య, రాజేశం, ముడికే మల్లేష్‌యాదవ్, స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

అవమానం భరించలేక ఒకరి ఆత్మహత్య



తానూర్, జూన్ 19 : మండలంలోని మొగిలి గ్రామానికి చెందిన జోడిదండి శివాజీ(31) అనే వ్యక్తి అవమానం భరించలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై లోకం సందీప్ తెలిపారు. వివరాల ప్రకారం... శివాజీ ఆటోడ్రైవర్‌గా జీవనం సాగించేవాడు. అయితే అదే గ్రామానికి చెందిన శివరాజ్ అనే వ్యక్తి వద్ద అప్పుతీసుకోగా... అతను బుధవారం శివాజీని డబ్బులు విషయమై నిలదీయగా కొట్టడంతో, గొడవ జరగడంతో ఈ అవమానం భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మృతుని భార్య సురేఖ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



నర్సాపూర్(జి), జూన్ 19 : మండలంలోని రైతు వేదిక భవనంలో బుధవారం యంపీపీ కోండ్ర రేఖారమేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సోమ శ్రీనివాస్, యంపీడీవో పుష్పలత, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, జడ్‌పీటీసీ అర్గుమీద రామయ్య, యంపీటీసీ మంగ్లారపు మల్లేష్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నులి పురుగుల నివారణ అవగాహన ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్యశాఖ

నిర్మల్ కల్చరల్, జూన్ 19 : జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా బుధవారం రాంనగర్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ డాక్టర్ నయనారెడ్డి ప్రారంభించారు. ఆల్బెండజోల్ మాత్రలతో నులి పురుగులను నివారించవచ్చునని ఆమె తెలిపారు. 1-19 ఏళ్ల పిల్లలందరికీ విధిగా ఈ మాత్రలను అందజేయాలన్నారు. పరిసరాల వ్యక్తిగత శుభ్రత, పౌష్టికాహారం, తదితర అంశాలు వివరించారు. డాక్టర్ శ్వేత, రమణ, రుష్యన్త్‌రెడ్డి, నాగమణి, సునీత, సురేషతో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు దిలావర్‌పూర్‌లో..

దిలావర్‌పూర్, జూన్ 19 : జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని నేటి గురువారంతో పాటు ఈ నెల 27న నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి శ్యామ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు చెప్పారు. ఈ టాబ్లెట్లు అన్ని సబ్‌సెంటర్లలో, అంగన్‌వాడీ సెంటర్లలో, స్కూళ్లు, కళాశాలల్లో అందుబాటులో ఉంటాయని, అక్కడే వేస్తారని తెలిపారు. 1 నుండి 2 సంవత్సరాల వయస్సు పిల్లలకు సగం మాత్ర, 2 నుంచి 3 సంవత్సరాల వయస్సు పిల్లలకు పూర్తి మాత్ర చెంచాలో పొడిచేసి నీళ్లలో కలిపి అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ తాగిస్తారన్నారు. ఖాళీ కడుపుతో మాత్ర తీసుకోరాదని, ఆహారం తీసుకున్న తర్వాతే మాత్ర వేసుకోవాలన్నారు.

నేడు శివాజీ పట్టాభిషేకం

నిర్మల్ కల్చరల్, జూన్ 19 : జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్‌లో గురువారం ఉదయం 10 గంటలకు ఛత్రపతి శివాజీ పట్టాభిషేకం నిర్వహిస్తున్నట్లు శివాజీ విగ్రహ కమిటీ అధ్యక్షుడు మేడిసెమ్మె రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. హిందూ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

టీఎస్ లా సెట్‌లో టెన్త్ ర్యాంక్ సాధించిన సుదిగోని అర్చిత

భైంసా రూరల్, జూన్ 19 : మండలంలోని కోతుల్‌గాం గ్రామానికి చెందిన సుదిగోని కల్పన శ్రీనివాస్‌గౌడ్ దంపతుల కుమార్తె అర్చిత టీఎస్ లా సెట్‌లో పదవ ర్యాంక్ సాధించింది. ఈ శుభ సందర్భంగా అర్చితకు గ్రామంలోని మాజీ మండల అధ్యక్షులు రామచంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు తదితరులు శాలువాతో సన్మానించి అభినందించారు.

పోగుల కిషన్‌కు డాక్టరేట్

భైంసా రూరల్, జూన్ 19 : మండలంలోని ఎగ్గాం గ్రామానికి చెందిన పోగుల కిషన్‌కు రాజస్థాన్‌లోని సన్‌రైజ్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అవార్డును అందుకున్నారు.